ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -102 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 26 జనవరి 2025

# ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం

**రక్షణ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలుకోసం యత్నం**

**భారత్ , ఇండోనేసియా మధ్య పలు ఒప్పందాలు**



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం దిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మిగతాది 2లో...

# బాలకృష్ణను వరించిన పద్మభూషణ్



**భారత గణతంత్ర దినోత్సవ వేళ పద్మపురస్కారాలు**

**ప్రజావ్యవహారాల్లో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ**






న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుందిు. మిగతాది 2లో...

# ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం


2లో

**: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి**

**రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందన్న ద్రౌపది ముర్ము**

**ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్య**

**భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం గర్వకారణమన్న రాష్ట్రపతి**

# విధ్వంసం నుంచి అబివృద్ధి వైపు అడుగులు

**పునర్నిర్మాణం దిశగా ఎపి పరుగులు**

**అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం**

**దావోస్‌లో ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు**

**మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే**

**హైదరాబాద్‌లు అలాగే అభివృద్ధి చేశా**

**బిపిసిఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక**

**విధ్వంసం చేసిన వారే ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారు**

**విజయసాయి రాజీనామా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం**

**మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వివరణ**



అమరావతి, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: ఎపి పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మిగతాది 2లో...



# చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు : రోజా

**హింసాత్మక ఘటనలతో పెట్టుబడులకు వెనుకంజ**

అమరావతి, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) దావోస్ పర్యటన చేసిన చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా దండగే అయ్యాయంటూ వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా ఎద్దేవా చేశారు..మిగతాది 2లో...

# నిఘా నీడలో దేశరాజధాని

**కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు**

**15000 మంది పోలీసుల మోహరింపు..**

**70 కంపెనీల పారామిలటరీ బలగాలు**



# రాజ్యసభకు విజయసాయి రాజీనామా ఆమోదించిన ఛైర్మన్ జగదీప్ ధన్కడ్


2లో

# విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

**రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా**

**తన కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారంటూ షర్మిల ఫైర్**

**నాయకుడిగా జగన్ ఓడిపోయారని విమర్శ**



అమరావతి, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఇదే సమయంలో ఆయనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తన పిల్లలపై విజయసాయిరెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు. "జగన్ ఏ పని ఆదేశిస్తే...ఆ పని చేయడం..ఎవరిని తిట్టమంటే వాళ్ళను తిట్టడం విజయసాయిరెడ్డి పని. రాజకీయంగా కాదు.. వ్యక్తిగతంగా కూడా..మిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనానౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

## ఈ రిపబ్లిక్ డే మనకు మరింతప్రత్యేకం

**: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు. భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామని, వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను మార్చుకున్నామని, ఈ ఏడాది కొత్త చట్టాలను రూపొందించి అమల్లోకి తెచ్చామని రాష్ట్రపతి తెలిపారు. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతుందన్నారు. ఇక భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

## విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

నా బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి సాయి రెడ్డి. ఈ అబద్ధాలు జగన్ చెప్తే విజయసాయి రెడ్డి చెప్పారు" అని ఆమె పేర్కొన్నారు."జగన్‌ను విజయసాయిరెడ్డి వదిలేశారు అంటే ఎందుకు? సన్నిహితులు ఒక్కొక్కరుగా ఎందుకు వెళుతున్నారు? ప్రాణం పెట్టిన వాళ్లు ఎందుకు జగన్‌ను వీడుతున్నారు? జగన్ నాయకుడుగా విశ్వసనీయత కోల్పోయారు. నాయకుడుగా ప్రజలను, నమ్ముకున్న వాళ్లను మోసం చేశారు. నా అనుకున్న వాళ్లను కాపాడుకోలేక పోతున్నాడు" అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు.విజయసాయిరెడ్డి వైసీపీని వీడటం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. వీసా రెడ్డి వంటి నాయకులే జగన్ ను వదిలేస్తున్నారంటే... పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు. ఇక వైఎస్ జగన్ ను బీజేపీకి దత్త పుత్రుడిగా షర్మిల అభివర్ణించారు. జగన్ తనను తాను కాపాడుకోవడానికి విజయసాయిరెడ్డిని బీజేపీకి పంపాడు అని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లు విజయసాయిరెడ్డిని పక్కన పెట్టుకొని బీజేపీకి అనుకూలంగా ఉన్నాడు. జగన్ విశ్వసనీయత కోల్పోయాడు కాబట్టే విజయసాయి రెడ్డి వెళ్లిపోయాడు అని షర్మిల ఆరోపించారు. "విజయసాయిరెడ్డి బయటకు వచ్చాడు.. నిజాలు చెప్పాలి. మీరు చెప్పినవన్నీ అబద్ధాలు అని మీకు తెలుసు. వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషం. మిగిలిన విషయాలు కూడా బయట పెట్టండి" అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

## భారత గణతంత్ర దినోత్సవ వేళ పద్మపురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.తెలుగు సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ అవార్డు ప్రకటించింది.

కళల రంగంలో బాలకృష్ణకు (ఏపీ) పద్మభూషణ్ అవార్డు వచ్చింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను (ప్రజావ్యవహారాలు) పద్మశ్రీ వరించింది.మిరియాల అప్పారావు (కళలు-ఏపీ), కేఎల్ కృష్ణ (సాహిత్యం-ఏపీ), మాడుగుల నాగఫణిశర్మ (కళలు-ఏపీ), పంచముఖి రాఘవాచార్య (సాహిత్యం-ఏపీ) పద్మశ్రీ అవార్డు వచ్చాయి. కన్నడ నటుడు అనంతనాగ్‌కు (కళలు), తమిళ నటుడు అజిత్ కుమార్ (కళలు), తమిళ సీనియర్ నటి శోభనకు(కళలు), మహారాష్ట్రకు చెందిన శేఖర్ కపూర్ (కళలు), కేరళ హాకీ క్రీడాకారుడు శ్రీజేష్, ఢిల్లీకి చెందిన బబేక్ దేబ్రయ్ (సాహిత్యం), మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషి (ప్రజావ్యవహారాలు), బీహార్ నుంచి సుశీల్ కుమార్ మోదీ (ప్రజావ్యవహారాలు) పద్మభూషణ్ వచ్చాయి.కేంద్ర ప్రభుత్వం 139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు వచ్చాయి.

### పద్మ అవార్డులు వచ్చింది వీరికే..

జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు
షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా
నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు
హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్
భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్త
పి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడు
ఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం
బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడు
హరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు
జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్త
విలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడు
వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు
నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు
రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త
జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడు
సురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్
పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడు
లిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్య సమరయోధురాలు
గోకుల్ చంద్రదాస్, పశ్చిమ బెంగాల్, కళలు
సల్లీ హోల్కర్, మధ్యప్రదేశ్, టెక్స్‌టైల్స్
మారుతీ భుజరంగ్‌రావు, మహారాష్ట్ర సాంస్కృతికం-విద్య
బతూల్ బేగమ్, రాజస్థాన్, జానపద కళాకారురాలు
వేలు ఆసన్, తమిళనాడు, డప్పు వాద్యకారుడు
భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర, కర్ణాటక, తోలుబొమ్మలాట

# విధ్వంసం నుంచి అబివృద్ధి వైపు అడుగులు

పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా?. మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవన్నారు. ప్రజావేదికతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు సాగిందన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ళు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఏపీ అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకుని వచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఏపీకి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం.. 'నేను హైదరాబాద్‌ను తెలుగు కమ్యూనిటీ కోసం డెవలప్ చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు' అని తెలిపారు.. జిందాల్ కూడా దావోస్ వచ్చారని... కడప స్టీల్ గురించి స్టార్ట్ చేయమని చెప్పినట్లు తెలిపారు. 95 వేల కోట్లు రూపాయలతో బీపీసీఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుందన్నారు. ఆరునెలల్లో డీపీఆర్ రెడీ అవుతుందన్నారు. దేనికోసం దావోస్ వెళ్లి ఎంవోయూ ఎందుకు చేసుకోవాలని... అవసరం లేదుగా..ఎంవోయూలు చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చినట్లు కాదన్నారు. మనం చేసే నెట్‌వర్క్ వలన భవిష్యత్‌లో పరిశ్రమలు వస్తాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను గతంలో అలానే డెవలప్ చేశానని.. అక్కడే తన తరువాత వచ్చిన వాళ్ళు హైటెక్ సిటీని ఎవరూ కూల్చలేదన్నారు. ఏపీలో ప్రజలు వచ్చి తనను కలిసే ప్రజా వేదికను కూల్చేశారని... ఆ తరువాత కూడా విధ్వంసం జరిగిందన్నారు. వ్యవస్థలు కూడా విధ్వంసం జరిగాయన్నారు. రాజధాని లేకుండా చేసి మూడు ముక్కల ఆట ఆడారని మండిపడ్డారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ కు వచ్చే విమానాలు కూడా తగ్గిపోయాయని తెలిపారు. వారికి ఇచ్చే రాయితీలు కూడా జగన్ ఆపారన్నారు. మళ్ళీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నానని... మళ్ళీ పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. అందువలనే మనం ముందు వీటిపై దృష్టి పెట్టాలి.. వీటితో పాటు పరిశ్రమలు కూడా తెచ్చుకోవాలన్నారు. మన ఫ్రెండ్ షిప్, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రూ.95 వేల కోట్లతో రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది. ఆరు నెలల్లో డీపీఆర్ రెడీ అవుతుంది. అతిపెద్ద రిఫైనరీ రామాయపట్నంలో రూ.96 వేల కోట్లతో వస్తుంది. మిట్టల్ ప్లాంట్ అనకాపల్లికి వస్తోంది. రూ.1.35లక్షల కోట్లతో పనులు మొదలుపెడుతున్నారు. మరో సంవత్సరంలో కాకినాడకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ రాబోతుంది. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. గూగుల్ హెడ్‌తో మొన్న మాట్లాడాం. వారికి ఉన్న సమస్యలన్నీ తొలగించా. గూగుల్ సెంటర్ వైజాగ్‌లో ప్రారంభమైన వెంటనే అది గేమ్ ఛెంజర్ అవుతుంది. టీసీఎస్ కూడా వైజాగ్‌లో సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వైజాగ్ త్వరలో ఐటీ హబ్ కాబోతుందని అన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చే విమానాలూ తగ్గిపోయాయి. వారికి ఇచ్చే రాయితీలూ జగన్ ఆపేశారు. నేను మళ్లీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నా. వీటిని మళ్లీ పునర్నిర్మాణం చేస్తున్నా. అందువల్ల ముందు వీటిపై దృష్టి పెట్టాలి. వీటితోపాటు పరిశ్రమలూ తెచ్చుకోవాలి. ఏపీలో పర్యాటక రంగం పెరగాలి. వ్యవసాయంలోనూ డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలి. ఆక్వా కల్చర్‌ను పెంపొందించాలి. దావోస్ పర్యటనలో బిల్ గేట్స్‌తో మాట్లాడిన సమయంలో ఏఐ, దీప్ టెక్ ప్రాజెక్టుల్లో ఏపీకి అడ్వైజర్‌గా ఉండాలని ఆయన్ని కోరాను. అందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. బిల్ గేట్స్ వైద్య రంగంలో కొన్ని వినూత్న పద్ధతులు ఏపీలో చేద్దామని చెప్పారు. ప్రివెంటివ్, క్యూరేటివ్ మెడిసిన్‌లోనూ వినూత్న పద్ధతులకు గేట్స్ మిలిందా ఫౌండేషన్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇవన్నీ చేయాలంటే సుస్థిర పాలన, ప్రభుత్వం కొనసాగింపు ఉండాలి. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తున్నాం

# రాజ్యసభకు విజయసాయి రాజీనామా

# ఆమోదించిన ఛైర్మన్ జగదీప్ ధన్కడ్

**వైకాపాతో విభేదాలు లేవన్న విజయసాయి**

**తనలాంటి వారు ఎందరు వెళ్లినా జగన్ ప్రభతగ్గదని వెల్లడి**



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:

వ్యక్తిగత కారణాలతోనే వైకాపా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని విజయసాయిరెడ్డి తెలిపారు. జగన్‌కు విషయం తెలిపే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని అన్నారు. తనలాంటి వారు ఎందరు బయటకు వెళ్లినా జగన్‌కు వచ్చిన నష్టం లేదన్నారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖ సమర్పించానని.. దాన్ని ఆయన ఆమోదించారని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. 'ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశాను. రాజీనామా మాత్రమే కాదు.. రాజకీయాల నుంచి కూడా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. వైకాపా 2019లో 151 స్థానాలు సాధించింది. 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి 40 శాతం ఓటింగ్ వచ్చింది. జగన్ అత్యంత ప్రజాదరణ గల నాయకుడు. నాలాంటివాళ్లు వెయ్యి మంది వీడినా ఆయనకు ఉన్న ఆదరణ తగ్గదనేది నా ఉద్దేశం. రాజీనామా నిర్ణయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు ఫోన్‌లో వివరించాను. వైకాపాకు 11 మంది ఎమ్మెల్యేల బలమే ఉంది. నా రాజీనామాతో కూటమి లబ్ది పొందుతుంది' అని విజయసాయిరెడ్డి అన్నారు.

అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానమిచ్చారు. 'సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు తెలిసి ఏరోజూ అబద్దాలు చెప్పలేదు. హిందూ ధర్మాన్ని, వెంకటేశ్వరస్వామిని నమ్మిన వ్యక్తిగా అబద్దాలు చెప్పను. వైఎస్ కుటుంబంతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధముంది. వైఎస్ రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జగన్.. ఇలా మూడు తరాలుగా ఆ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారితో విభేదాలు లేవు.. భవిష్యత్తులోనూ రావు. 2011 ఆగస్టు 10న ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఆ కేసుల్లో అప్రూవర్‌గా మారాలని ఎంత బలవంతపెట్టినా నిరాకరించాను. దైవాన్ని నమ్మిన వ్యక్తిగా నమ్మకద్రోహం, మోసం చేయడం నాకు తెలియదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాపై కాకినాడ సీపోర్టుకు సంబంధించిన కేసు పెట్టారు. లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. ఈడీ విచారణకు హాజరయ్యాను. కేవీ రావుతో సన్నిహిత సంబంధాలు, వ్యాపార లావాదేవీలు లేవని చాలా స్పష్టంగా చెప్పాను. కేవీ రావు చెప్పేది నిజమైతే ఆయన తన పిల్లలపై ప్రమాణం చేయాలి. కేసు పెట్టాకే కాకినాడ సీపోర్టు లావాదేవీల విషయం తెలిసింది. విక్రాంత్‌రెడ్డితో నాకున్న పరిచయం తక్కువ. నాకు ఏ వ్యాపారాలు లేవు.. నేను దేనిలోనూ భాగస్వామిని కాదు. 365 రోజులూ పార్టీ కోసమే పనిచేశా. వ్యాపార లావాదేవీలపై నాతో మా వియ్యంకుడు ఏరోజూ చర్చించలేదు. కుటుంబ వ్యవహారాలు బాగుండాలంటే ఆర్థిక, వ్యాపార లావాదేవీలు ఉండకూడదని బలంగా నమ్ముతానని అన్నారు. రాజకీయాల నుంచి తప్పుకొంటే ఇంకా బలహీనుడిని అవుతాను. అలాంటప్పుడు కేసులు ఎందుకు మాఫీ చేస్తారు?నన్ను ఎందుకు తప్పిస్తారు? నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు వేరు. రాజ్యసభ ఎంపీగా అటు రాష్ట్రానికి, ఇటు పార్టీకి న్యాయం చేయలేను. నాకంటే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తులు రాజ్యసభకు వస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారనే కారణంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. నాకు ఎవరిపైనా కోపంలేదు.. రాజీనామాలో ఎవరి ఒత్తిడీ లేదు. ఎవరికీ భయపడే తత్వం నాది కాదు. దేన్నైనా ధైర్యంగా ఎదుర్కొంటాను'అని విజయసాయిరెడ్డి అన్నారు.

## చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు : రోజా

### హింసాత్మక ఘటనలతో పెట్టుబడులకు వెనుకంజ

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:

పొరుగు రాష్ట్రాలు లక్షల కోట్ల పెట్టుబడులతో తిరిగి వస్తే...చంద్రబాబు ఉత్తచేతులతో ఇంటిముఖం పట్టారని ఘాటుగా విమర్శించారు. పెట్టుబడిదారులు ఆసక్తిచూపకపోవడానికి లోకేశ్ పదేపదే చెబుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు. ఏపీలో హింసాత్మక, కక్షపూరిత చర్యల కారణంగానే పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని రోజా విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై మాజీమంత్రి రోజూ చురకలంటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులపై అక్రమ కేసులుపెట్టి వేధిస్తుంటే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారన్నారు. రాష్ట్రంలో నిత్యం దాడులు,అత్యాచారాలు ఎక్కువయ్యాయని....నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని రోజా విమర్శించారు.ఇలాంటి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరికి మాత్రం ఆసక్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వల్లే పెట్టుబడులు రావడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని...రోడ్లపైనే నరుక్కుంటున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. కోట్లు ఖర్చుపెట్టి విమానాల్లో దావోస్ వెళ్లిన చంద్రబాబు,లోకేశ్ ఒక్క ఒప్పందం కూడా చేసుకోలేకపోయారని రోజామండిపడ్డారు. రూ.20 కోట్లు ఖర్చు చేసి దావోస్ వెళ్లి ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చారన్నారు. ప్రత్యేక విమానాలు, ఫైవ్‌స్టార్ హోటళ్లకు కోట్లు ఖర్చు చేశారన్నారు. గతంలో జగన్ దావోస్ వెళ్లినప్పుడు లక్షా 20 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని....విశాఖలో గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.13.5 కోట్లు పెట్టుబడులు పెట్టించారని రోజా గుర్తు చేశారు.ఇప్పుడు ప్రధాని మోడీ ప్రారంభిస్తున్న ప్రాజెక్ట్‌లన్నీ గతంలో జగన్ తీసుకొచ్చినవేనని ఆమె గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ ఉండగా....చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌ను దావోస్ తీసుకెళ్లాడని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌ను దావోస్ ఎందుకు తీసుకెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. దావోస్‌లో ఒక్కటంటే ఒక్క ఒప్పందం జరగకపోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ఏడు నెలల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో లక్షా 32వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని...ఏపీకి ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పే కట్టుకథలు ఏపీ ప్రజలు విన్నారు గానీ..ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. వైఎస్ జగన్ పాలన చూసి అదానీ,అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని...చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని రోజా విమర్శించారు. పెట్టుబడులు తీసుకురాకుండా ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బృందం ఏపీలో అడుగుపెట్టిందని రోజా ప్రశ్నించారు. దావోస్‌లో భారీ పెట్టుబడులు తెచ్చి 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఊదరగొడితే యువత ఆశగా ఎదురుచూసిందని రోజా అన్నారు. తెలంగాణ రూ.1.32 లక్షల కోట్లు, మహారాష్ట్ర 15.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాయని రోజా తెలిపారు. దేశంలో అందరికన్నా సీనియర్ రాజకీయ నాయకుడినంటూ గొప్పలు చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఒక్క రూపాయి ఒప్పందం కూడా చేసుకోలేదన్నారు. తన కుమారుడిని ప్రమోట్ చేసుకునేందుకు దావోస్ తీసుకెళ్లారు తప్ప...పెట్టుబడులు సాధించడానికి కాదన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 జనవరి 2025

# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ సుజాతమ్మ. -హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు.**





ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 25: నంద్యాల జిల్లా డోన్ నియోజక వర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ప్రారంభించారు. శనివారం జరిగిన కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల జిల్లాలో డోన్ ప్రాంతంలో రైతులు ఎక్కువగా కందులు సాగుచేస్తున్న విషయాన్ని గుర్తించి, మొదటి సారి డోన్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన చెప్పారు. దీంతో స్థానిక ఎంఎల్ఏ, ఎంపీ తో రైతులతో చర్చించిన తరువాత కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి ఆయన ఆదేశాల మేరకు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్టు తాతిరెడ్డి తులసిరెడ్డి చెప్పారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కంటే అధిక ధరకు మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. క్వింటా కందులను రూ. 7,500/ లకు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో రైతులు తాము సాగుచేసిన కంది పంటను క్వింటా కేవలం రూ. 4 వేలకు మాత్రమే అమ్ముకుంటున్నారని, దీంతో రైతన్నలకు గిట్టుబాటు బాటు ధర లభించడం లేదన్నారు. తాను ఒక రైతు బిడ్డగా రైతులు కష్టాలు, కన్నీళ్ళు, నష్టాలు ఏమిటో స్వయంగా చూశానని తాతిరెడ్డి తులసిరెడ్డి చెప్పారు. దీంతో రైతులకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కంది పంట సాగుచేస్తున్న రైతన్నలకు సంతృప్తిగా గిట్టుబాటు బాటు ధర నిర్ణయించి అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. రైతుల సంక్షేమం, శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వ అధినేత, ముఖ్యమంత్రి ఉద్దేశం అని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి స్పష్టం చేశారు. త్వరలో జొన్న, మిల్కెట్స్, ఇతర పంటల దిగుబడులను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. డోన్ పరిసర ప్రాంతాల కంది సాగుచేసే రైతన్నలు మార్క్ ద్వారా అందిస్తున్న సేవలను కొనుగోలు చేయాలని తాతిరెడ్డి తులసి రెడ్డి రైతులను కోరారు. నంద్యాల జిల్లాలో తమ ప్రాంతంలో మొదటి సారి గా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నేతలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ తో పాటు ఎండి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది

**18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోండి**

**ఓటు హక్కును సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోండి**

**జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25**

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఓటరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, నంద్యాల, ఆత్మకూరు, డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారులు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసింహులు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1947 సంవత్సరంలో మన దేశంతో పాటు ఆఫ్రికన్, ఏషియన్ దేశాలకు కూడా స్వాతంత్రం వచ్చినప్పటికీ భారతదేశంలో ఉన్నటువంటి అతి పెద్ద ప్రజాస్వామ్యం ఏ దేశానికి లేదని ఇందుకు దేశ పౌరులను మనందరం గర్వపడాలన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని






నిలబెట్టడంలో భారత ఎన్నికల సంఘం కృషి ప్రశంసనీయమని జెసి తెలిపారు. 1950లో భారతదేశ జనాభా 30 కోట్లు అయినప్పటికీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత ఎన్నికల సంఘం శాంతియుతంగా, సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిందన్నారు. బ్యాలెట్ పత్రాలకు బదులుగా 2003-04 సంవత్సరాలలో ఈవీఎంలను ప్రవేశపెట్టి పట్టిష్టవంతంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ఎన్నికలను నిర్వహిస్తోందని జెసి తెలిపారు. 75 సంవత్సరాల క్రితం భారత ఎన్నికల సంఘం స్థాపించబడి తనదైన శైలిలో మెరుగులు దిద్దుకుంటూ 99 కోట్ల మంది ఓటర్లు ఉన్నప్పటికీ ప్రశాంతంగా ఎన్నికలు పూర్తి చేసి ప్రజాస్వామ్య ప్రతిష్టతకు దేశ పౌరులుగా గర్వపడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటర్ల జాబితాలో నమోదు కావాలని సూచించారు. అనంతరం యువ ఓటర్లకు, సీనియర్ సిటిజనులకు ఎపిక్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని ఓటు హక్కు ను వినియోగించు కోవాలని ప్రజలందరిచేత జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం మోడల్ స్కూల్ లో

# విద్యార్థుల మధ్య ఘర్షణ.!

**-ఒక విద్యార్థి,మరో విద్యార్థిపై దాడి చేయడంతో బుజం ఎముక విరిగింది.**

**-వైద్యపరీక్షలు నిర్వహించకుండా తల్లిదండ్రులకు అప్పగించిన ప్రిన్సిపాల్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపి మోడల్ స్కూల్ లో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది.పదవతరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఆకుమల్ల నిఖిల్ కు బుజం ఎముక విరిగిపోయింది.విద్యార్థుల మధ్య ఘర్షణ విషయాన్ని,జరిగిన సంఘటనను ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు కు సహచర విద్యార్థులు చేరవేశారు.ప్రిన్సిపాల్ వైద్యపరీక్షలు నిర్వహించకుండా నంద్యాలలో ఉన్న విద్యార్థి తల్లిదండ్రుల వద్ద విడిచిపెట్టి ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని అక్కడినుంచి జరుకున్నట్టు సమాచారం.జరిగిన సంఘటనను విద్యార్థి తల్లిదండ్రులు ఆకుమళ్ళ నారాయణ,మహాలక్ష్మి లు మాట్లాడుతూ ఈ రోజు ఉదయం తిమ్మాపురం లోని ఏపి మోడల్ స్కూల్ కు తమ కుమారుడు నిఖిల్ వెళ్ళాడని అక్కడ మరో విద్యార్థి మధ్య ఘర్షణ మధ్యాహ్నం జరిగిందని,తమ కుమారుణ్ణి ప్రిన్సిపాల్ లక్ష్మణ రావు ఇంటి వద్ద విడిచి పెట్టీ వైద్యం చేయించుకోవాలని చెప్పి వెళ్లిపోయాడని పేర్కొన్నారు.పట్టణంలోని రాయలసీమ అర్తో ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహిస్తే భుజం ఎముఖ విరిగిందని వైద్యులు చెప్పారన్నారు.న్యాయం చేయాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన ఎరుపు వర్ణము ఆక్టివిటీ



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
నంద్యాల పట్టణం లోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల యందు శనివారము ఎరుపువర్ణం ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ఎరుపువర్ణం దుస్తులు ధరించి,ఎరుపువర్ణపు వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా ఎరుపు వర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ ఎరుపు వర్ణం చారిత్రాత్మకంగా ధైర్యం, త్యాగం, ప్రమాదం లతో ముడిపడి ఉంటుంది. ఆనందాన్ని మరియు అదృష్టాన్ని సూచిస్తుంది ఆధునిక సర్వేల ప్రకారం ఈ ఎరుపువర్ణము వేడిని, కార్యాచరణను, అభిరుచిని, కోపం మరియు ప్రేమతో సంబంధం ఉన్నాయి అని తెలుస్తుంది ఇంత విశిష్టత కలిగిన ఎరుపువర్ణం రోజును జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 25:
2024వ సంవత్సరంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్గా ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రస్థాయి అవార్డును, ప్రశంశ పత్రాన్ని బహుకరించారు. శనివారం అమరావతిలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. 2024 సాధారణ ఎన్నికలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన గుంటూరు జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్ మరియు మంగళగిరి రిటర్నింగ్ అధికారి ప్రస్తుత జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కి ఉత్తమ అవార్డు లభించింది.

# నాసిరకంగా సిసి రోడ్లు వేసిన కాంట్రాక్టర్ రఘు పై చర్యలు తీసుకోవాలి...

**కమిషన్ కోసం కాంట్రాక్టర్ కు సహకరించిన ఎఈ మల్లయ్య ను సస్పెండ్ చేయాలని డిమాండ్...**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 25:**
కర్నూలు జిల్లా మంత్రాలయం మండల పరిధిలో చిలకలడోణ గ్రామంలో సిసి రోడ్లు కాంట్రాక్టర్ రఘు ఏఈ మల్లయ్య పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ.. కమిషన్లకు కోసం ఆశపడి నాణ్యతలేని క్వాలిటీ లెనటువంటి రోడ్లు వేసిన రఘు పై అందుకు సహకరించిన మాలాద్రి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరియు అంతేకాకుండా ఊర్లో గ్రామస్తులు అడిగితే మేము రోడ్డు ఎంత వేస్తే అంత ఏమని అడిగితే మీరు ఎవరకి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ కేకలు వేయడం జరిగినది. కావున రోడ్ ఫిట్నెస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోనే నాదుడు లేరు ఆటువంటి వారిపై కఠినమైన చర్యల తీసుకోవాలని లేని ఎడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.

# విశ్వవిద్యాలయాల్లో ఎరుకుల సామాజిక వర్గానికి వైస్ ఛాన్సలర్ పదవి కేటాయించాలి.

**- ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగినీ చంద్రప్ప.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 25:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో సరికొత్త ఒరవడితో ప్రభుత్వం నూతన వైస్ ఛాన్సలర్ ల నియామకం చేపడుతుండడం పట్ల ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప హర్షంవ్యక్తం చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో కీలక పదవులైనటువంటి వైస్ ఛాన్సలర్ పదవుల్లో ఎరుకలి సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ లకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.దశాబ్దాల కాలంగా ఎరుకలి సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లు విశ్వవిద్యాలయాల్లో ఎలాంటి ఉన్నత పదవులకు నోచుకోక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని,రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటులో ఎరుకలి సామాజిక వర్గం కీలక పాత్ర పోషించిందని,కాబట్టి సమాజంలో అట్టడుగు వర్గమైన ఎరుకలి సామాజిక వర్గానికి విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ పదవి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు,టీఎస్ఎఫ్ నాయకులు ఉపేంద్ర,దత్తు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యునాని వైద్యశాల లో డాక్టర్లు ఉన్నట్లా..? లేనట్లా..?

**-ఇన్చార్జి డాక్టర్ వైద్యశాలకు వచ్చిన దాఖలు లేవు. -తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు.**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జనవరి 25: మండల కేంద్రంలోని యునాని వైద్యశాల ఉన్న లేనట్లు అన్న చందంగా మారింది. ఇక్కడ పని చేసే డాక్టర్ వేరే చోటికి బదిలీ కావడంతో ఇక్కడ చాలా కాలం నుండి ఇన్చార్జి పాలన కొనసాగుతుంది. దీంతో రోగులు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యునాని వైద్యశాలను ఏర్పాటు చేశారు. డాక్టర్, కాంపౌండర్, అటెండర్ ను కూడా ఈ వైద్యశాలకు ఏర్పాటు చేశారు. అయితే రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో వేరే వైద్యశాల డాక్టర్ ఇక్కడ పనిచేస్తున్నారు. ఇన్చార్జిగా ఉన్న డాక్టర్ శిరివెళ్ల యునాన్ని వైద్యశాలకు వచ్చిన దాకలే లేవు.. అటెండర్ ఒకరే అందుబాటులో ఉండడంతో డాక్టర్ లేరని అటెండరే అన్ని రోగులకు మందులు ఇస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలు యునాని వైద్యానికి అలవాటు పడటంతో ఈ వైద్యానికి ఆదరణ కూడా పెరిగింది. అప్పట్లో ఈ చుట్టుపక్కల




ప్రాంతాల్లో ఇదొక్కటే ప్రభుత్వ వైద్యశాలగా ఉండేది ప్రతి రోజు ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందేవారు. మోకాళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, సోరియాసిస్, కీళ్ల నొప్పులు ,షుగరు తదితర వ్యాధులకు మందులు ఉండేవి ఇప్పుడు వైద్యశాలకు రోగులు వెళితే ఒక్క మందు కూడా వైద్యశాలలో లేవంటున్న అటెండర్. ఆస్పత్రిలో ఇన్చార్జి పాలన ఉండడంతో యునాని వైద్య సేవలు నిలిచిపోయాయి. దీంతో వైద్య సేవలు అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితమైన యునాని వైద్య సేవలు నిలిచిపోవడంతో ఆవేదన చెందుతున్నారు.

**-డాక్టర్ దివ్య వివరణ**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓ గదిలో యునాని వైద్యశాలను నిర్వహిస్తున్నారు. డాక్టర్ మాత్రం ప్రస్తుతానికి రెగ్యులర్ డాక్టర్ ఇక్కడ లేరు. ఆ గదిలోనే మందులు కూడా మందులు ఉంచుకుంటున్నారు. ప్రస్తుతానికి ఒక అటెండర్ మాత్రమే ఇక్కడ పనిచేస్తున్నారు.

## జాతీయస్థాయి అవార్డు సాధించిన ఫణీంద్ర ను అభినందించిన మంత్రి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 25: నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన ఫణీంద్ర అనే యువకుడు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా కొత్తరకమైన బొమ్మలను ఆకృతులను తయారుచేసి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు తన వంతు కృషి చేస్తూ జాతీయ స్థాయిలో వివిధ అవార్డులు సాధించడం జరిగింది.రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫారుక్ ఫణీంద్ర ని అభినందించి భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు తీసుకువచ్చి ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మరింత అవగాహన తీసుకురావాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ దస్తగిరి, సభ్యులు ఉస్మాన్ , ముహమ్మద్ హుస్సేన్,స్కిల్ ఆఫీసర్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు.

**-38 వార్డ్ ఇంచార్జ తాటికొండ బుగ్గ రాముడు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 25: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పై కొద్ది రోజులుగా కొందరు వైసిపి పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే సహించే ప్రసక్తి లేదని హెచ్చరించిన 38వ వార్డు ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు,వారు మాట్లాడుతూ గత 4 రోజుల కిందట నందమూరి నగర్ %డ%వైఎస్ఆర్ నగర్ పర్యటనలో భాగంగా మంత్రి ఫరూక్ మాట్లాడిన మాటలను వక్రీకరించి లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా చెబుతూ,అసత్యమైన ఆరోపణలు చేస్తున్న సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టడం చాలా హేమమైన విషయం అన్నారుఏం మట్లాడుతున్నారో తెలుసుకోకుండా కుల ప్రస్తావన తీసుకొని రావడం దీనిని నేను తీవ్రంగాఖండిస్తున్నామని,మంత్రి ఫరూక్ పేరును చెడు చేయాలని ఉద్దేశంతో వైసిపి చెందిన నేతలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నారని,ఆరోపించారు ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే జిల్లా పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



# హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ షాది ఖానాకు శంకుస్థాపన చేసిన న్యాయశాఖ మంత్రి ఫరూక్.

**-న్యాయశాఖ మంత్రిగా ఉంటూ న్యాయవ్యవస్థను అవమానపరిచిన ఫరూక్.**
**-న్యాయ పోరాటానికి సిద్ధం. -దౌర్జన్యకారులకు వత్తాసు పలుకుతున్న మంత్రి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: సాక్షాత్తు న్యాయశాఖ మంత్రిగా ఉన్న ఎన్ఎండి ఫరూక్ సాయిబాబా నగర్ లోని మజీద్ ఏ కుబ్రా మరియు ఈద్గా కబరస్థాన్ డెవలప్మెంట్ సొసైటీ సంబంధించిన కేసు కోర్టులో వ్యాజ్యంలో ఉండగా గౌరవ హైకోర్టు ఇచ్చిన స్టేటస్కో ను న్యాయశాఖ మంత్రి ఉల్లంగిస్తూ ఈనెల 24వ తేదీ షాదీ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. దీనిపై మసీద్ ఏ కుబ్రా మరియు ఈద్గా కబరస్థాన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ జరిగిన అన్యాయాన్ని మీడియా సమావేశం నిర్వహించి తెలియజేశారు. 2001 వ సంవత్సరం మజీద్ ఏ కుబ్రా మరియు ఈద్గా ఖాబరస్తాన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేయడం జరిగిందని, అప్పటి అసోసియేషన్ అధ్యక్షుడైన అంజాద్ భాషా సిద్ధికి వ్యవహార శైలి, ఆయన చేస్తున్న దౌర్జన్యాలు ఆగడాలను చూసిన అప్పటి అసోసియేషన్ సభ్యులు నాటి ప్రస్తుత




మంత్రిగా ఉన్న ఫరూక్ కు తెలియజేసి వారి సమక్షంలోనే అంజాద్ భాష సిద్ధికి మరియు కరీముల్లాను సొసైటీ నుండి తొలగించడం జరిగింది. అటు తర్వాత అంజాద్ బాషా సిద్ధికి మరియు కరీముల్లాలు అదే పేరున ఒక ఫేక్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని సొంత ఇంటిలో కార్యాలయాన్ని ద్వార కార్యకలాపాలు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా అంజాద్ బాష సిద్ధికి మరియు కరీముల్లాలు 2021 సంవత్సరం నందు మజీద్ ఎ కుబ్రా మరియు ఈద్గా ఖాబరస్తాన్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో గొడవపడి ఆధిపత్యం చెలాయించాలన్న ఉద్దేశంతో దౌర్జన్యాలకు బెదిరింపులకు దిగి గాయపరచడం జరిగిందని ప్రస్తుత అసోసియేషన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ విషయంపై నంద్యాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో పలుమార్లు వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా 2023 వ సంవత్సరం గౌరవ హైకోర్టు స్టేటస్కోను ఇవ్వడం జరిగిందన్నారు. అయినా కూడా అంజద్ భాష సిద్ధికి మరియు కరీముల్లాలు 2024 సంవత్సరం సొసైటీ సభ్యులపై అక్రమ కేసులను నమోదు చేయించి ఎనిమిది కుటుంబాలను ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు పెట్టారన్నారు. అలాగే అసోసియేషన్ కార్యాలయ తాళాలను పోలగొట్టి సంబంధిత డాక్యుమెంట్లను నగదును తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నాడు. అయితే 2025 సంవత్సరం జనవరి 24వ తేదీ ప్రస్తుత న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అయిన ఎన్ఎండి ప్రస్తుతమున్న షాదిఖానను తొలగించి ఆస్థానంలో మరో నూతన షాది ఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. న్యాయశాఖ మంత్రిగా ఉంటున్న ఫరూక్ గౌరవ హైకోర్టు ఇచ్చిన స్టేటస్కో ను ఉల్లంఘించి ఈ విధంగా చేయడం అన్యాయమని వాపోయాడు. ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి మజీద్ ఏ కుబ్రా మరియుగా ఖబరస్థాన్ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రస్తుత అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ పేర్కొన్నారు. అసోసియేషన్ తరపున అనేక అభివృద్ధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని వాటిని ఓర్వలేక తమపై ఇలా దౌర్జన్యాలు సృష్టించడం, ఆధిపత్యం చలాయిస్తున్న దౌర్జన్యకారులకు మంత్రి ఫరూక్ వత్తాసు పలకడం సరికాదని అన్నారు.

## సీఎం చంద్రబాబు అనుభవంతోనే రాష్ట్రం ముందులేళ్కుతోంది.!

**-సైతాన్ వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు పడ్డారు.**
**-ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి, ప్రకృతి సంపదను దోసుకెళ్లి ఖాళీ ఖజానాను అప్పగించిన సైతాన్ వైసీపీ జగన్ ను పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకెళ్ళుతుందని సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కొందరు చిల్లర దొంగల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తే వారికి సహాయం చేసేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు. ప్రజలు ఎంతో ఆశతో, సీఎం చంద్రబాబు పై నమ్మకంతో అధికారం ఇచ్చారని, వారి ఆశలు వొమ్ముచేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి టీడీపీ



ప్రజా ప్రతినిధి, నాయకులు పనిచేయాలని బైరెడ్డి కోరారు.సీఎం చంద్రబాబుతో పాటు సీనియర్ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంటి వారందరు, ఎంపీల కృషితో అస్తవ్యస్థమైన రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా తెచ్చి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని, రాష్ట్రం ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం అన్నారు. సమస్యల సుడిగుండం నుంచి రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు రక్షిస్తున్నారని, చంద్రబాబుకు అందరం అండగా ఉందాం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ శబరి, తాను జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారుల ద్వారా దశలవారీగా ప్రజల వినతులకు పరిష్కారం చూపుతామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రధానంగా ప్రధానంగా ఏఐటీయూసీ నాయకత్వం దేశవ్యాప్తంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవం రోజున కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా స్కూటర్ ర్యాలీలు నిర్వహించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఏఐటియుసి డోన్ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్ అంగన్వాడి యూనియన్ నాయకురాలు జూలేఖ,ఎస్తేరమ్మ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్ డోన్ నాయకులు వెంకటేష్ గౌడ్ హమాలి యూనియన్ నాయకులు భాస్కర్ కృష్ణ పిలుపునిచ్చారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం 44 కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు కోడ్స్ గా కుదించి కార్మిక హక్కులను హరించడమే కాక పెట్టుబడుదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించడం అన్యాయమని అలాగే దేశానికి అన్నం పెట్టే వ్యవసాయాన్ని కూడా ప్రైవేట్ పరం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం అన్యాయమన్నారు. పది సంవత్సరాల నుండి సార్వత్రిక సమ్మెలు ఎన్నో పోరాటాలు చేసిన పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని ఈనెల 26న కార్మికులు రైతులు ప్రజలు వెనుకబడ్డ అణగారిన వర్గాలు వ్యవసాయ కూలీలు నిరసనకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ వారితో అంట సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ వెంటనే రైతు కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం పలువురు కలెక్టర్లకు అవార్డులు

విజయవాడ, ఆంధ్ర ప్రగతి జనవరి 25: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఉత్తమ ఆర్వోగా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ జితేంద్ర కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ లక్ష్మీశ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మీశను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు అభినందించారు.







# వంద మీటర్ల జాతీయ పతాకంతో గురురాజా విద్యార్థులచే గణతంత్ర దినోత్సవ ర్యాలీ



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందుగల శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 100 మీటర్ల జాతీయ పతాకంతో గణతంత్ర దినోత్సవ ర్యాలీని నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి .షేక్షావల్లి రెడ్డి తెలిపారు. నంద్యాల మార్కెట్ యార్డు నందు నిర్వహించిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్ సబ్ డివిజన్ మంద జావలి ఆల్ఫోన్స్ , డాక్టర్ జి రవి కృష్ణ , ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, నంద్యాల టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ విచ్చేశారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయత దేశభక్తి, సామాజిక సేవ వంటి అంశాలను పుర ప్రజలకు తెలియజేయాలనే సంకల్పంతో 100 మీటర్ల జాతీయ పతాకంతో మూడు రంగులతో కూడినటువంటి దుస్తులను ధరించి నగరమునందు 1000 మంది విద్యార్థుల చేత చేత నంద్యాల మార్కెట్ యార్డ్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు మూడు రంగుల జెండాను చేతబట్టుకొని నినాదాలు చేస్తూ ,దేశ సమగ్రతను సామాజిక బాధ్యతను ,సోదర భావాన్ని పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకం అంటూ విద్యార్థుల కార్యక్రమాలను ఏఎస్పీ ప్రశంసించారు. ఏఎస్పీ కి పాఠశాల డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి రాజ్యాంగ పీఠిక పత్రాన్ని అందజేశారు. అతిథులు జాతీయ పతాకంతో ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ,ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే హెల్మెట్ ధరించాలి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు వంటి సూచనలతో పిల్లలకు తెలియజేస్తూ మీ ద్వారా మీ తల్లిదండ్రులలో ఈ అవేర్నెస్ తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల గణతంత్ర దినోత్సవ వేషధారణతో ఉన్న విద్యార్థులను ప్రశంసించారు.



ఈ కార్యక్రమంలో గురు రాజా విద్యార్థులు త్రివర్ణ పతాకం తో కూడిన 300 మంది విద్యార్థులు దుస్తులను ధరించిన వారి విన్యాసాలు దేశభక్తి తత్వాన్ని తలపించాయి. చిన్నారుల జాతీయ నాయకుల వేషధారణలు అబ్బురపరిచాయి ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు నిజాముద్దీన్, మనోహర్ రెడ్డి ,శివకుమార్ రెడ్డి, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు దండే నాగరాజు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ..టూ టౌన్ పోలీస్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గురురాజు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు పై అవగాహన.

**- టిడిపి 33వ వార్డు ఇంచార్జ్ జోసఫ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: నంద్యాల పట్టణంలోని 33 వ వార్డు ఎస్పిజి ప్రైమరీ మోడల్ స్కూల్ నందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి 33 వ వార్డు ఇన్చార్జ్ జోసఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ జోసఫ్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వినియోగించుకోవాలిని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు ప్రపంచ దేశాలతో పోలిస్తె మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని మనం గర్వంగా చెప్పుకోవాలిని. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల కారణం ఓట్లు



వెయ్యడం వల్ల ప్రజాస్వామ్యం ఏర్పడుతుందిని. ఓటర్ల లో చైతన్యం తీసుకురావడం అందరు ఓటు హక్కును వినియోగించుకునేలా చెయ్యడం జాతీయ ఓటర్ల దినోత్సవ ముఖ్య ఉద్దేశమని తెలిపారు."ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అనేది ఓటరు దినోత్సవం యొక్క నినాదమని. 2011 నుండి ప్రతి సంవత్సరము జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించబడుతుందిని. కావున ఓటు



హక్కును ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వినియోగించుకుంటూ ప్రతి ఒక్కరిని ఓటు వేసె విధంగా చైతన్య పరచవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ ప్రవీణ్, ధనరాజ్, రాముడు, ఓబులేష్, అధికారులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటికి దీపం మమతకు ప్రతిరూపం ఆడపిల్లే శక్తి స్వరూపం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: నంద్యాల పట్టణం వివేకానంద ఆడిటోరియం నందు ఐఎంఏ ఎం పి హెచ్ మిషన్ పింక్ హెల్త్ వారు ఘనంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో అనేక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో భాగంగా బాల అకాడమీ విద్యాసంస్థ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇందులో భాగంగా ఎం. లోహిత (తొమ్మిదవ క్లాస్) బి. రమ్య ఎనిమిదివ క్లాస్ ఎస్. ఆయేషా (ఎనిమిదివ తరగతి) విద్యార్థులు వారి వక్తృత్వ సామర్థ్యాన్ని ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకొని ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. బాల అకాడమీ కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల క్రీడలు.

**దివ్యాంగుల అభివృద్ధికి సహకరిస్తాం డాక్టర్ దస్తగిరి రెడ్డి. -క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగులు.**
**-ఎంపికైన వారు ఫిబ్రవరి 2 గుంటూరులో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల సహకారంతో శనివారం స్థానిక శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడం ప్రశంసనీయమని, అందులో తమ పాలుపంచుకోవడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగుల క్రీడలకు, దివ్యాంగ విద్యార్థులు ఉద్యోగ సాధనలో తన సహకారాన్ని కొనసాగిస్తానని ప్రకటించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 100, 200, 400 మీటర్ల పరుగు పందాలు, లాంగ్ జంప్ ,జావలిన్, షాట్ పుట్ అంశాలలో పోటీలు జరుగుతాయని, శారీరక , మానసిక,కంటి చూపు, మరుగుజ్జు దివ్యాంగులు వివిధ వైకల్య క్యాటగిరిలలో పాల్గొంటారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారిలో ఎంపికైన వారు ఫిబ్రవరి రెండవ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్ నిర్వహణలో గురు రాజా వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, చిరంజీవి రెడ్డి , సుబ్బారావు,తిరుపతి రెడ్డి, సందీప్, శశి,పోటీలు నిర్వహించారు. ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ రోహిణి, డాక్టర్ శివబాలిరెడ్డి, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి క్రీడాకారులకు వైద్య సహకారం అందించారు. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ దస్తగిరి రెడ్డి పాల్గొనివిజేతలకు పతకాలు అందజేశారు. క్రీడలలో పాల్గొన్న దివ్యాంగులకు గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షావలి రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరావు, నంద్యాల పారా స్పోర్ట్స్ ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, సంయుక్త కార్యదర్శి మధుబాబు,కోశాధికారి ఆలా మధు, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు మస్తాన్ వలి, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సక్ష్యం దివ్యాంగుల సంస్థ నిర్వాహకులు సుబ్బారావు, రాజశేఖర్, దివ్యాంగులు అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన దివ్యాంగులుమరుగుజ్జు దివ్యాంగ విద్యార్థి గౌతమ్ నరసింహుడు జావలిన్ ,షాట్ పుట్ లో, శారీరక దివ్యాంగ క్రీడాకారుడు భరత్ లాంగ్ జంప్, 100 మీటర్స్ పరుగు పందెం ,షాట్ పుట్, జావలిన్ లలో నాలుగు పతకాలు, హనీఫ్ ఖాన్, నబి రసూల్ ,దుర్గారావు ,కిరణ్, కంటి చూపు దివ్యాంగులలో శ్రీకాంత్, విశ్వనాథ్ ,సోమేశ్వర రెడ్డి, మహేష్ ,సురేష్ ప్రతిభ కనబరిచి పతకాలు అందుకున్నారు.

## టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సంకల్ప అవగాహన సదస్సు బైక్ ర్యాలీ ని

**ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సంకల్ప అవగాహన సదస్సు ప్రజలకు కల్పించాలని ఉద్దేశంతో లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు సిబ్బంది బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల జిల్లా ఏఎస్పి జావలి అల్ఫోన్స్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టాటా లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ మహేష్ ఆధ్వరంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ వ్యవస్థాపకులు రత్నం టాటా చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం సంకల్ప ప్రజలకు అవగాహన ర్యాలీని బైక్ ర్యాలీని ముఖ్య అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ముఖ్య ఉద్దేశం సంకల్ప అంటే కుటుంబానికి అండగా ఉంటుంది ఇన్సూరెన్స్ వేసుకోవడం మీ కుటుంబానికి ఒక భరోసా ఒక బలం ఒక నమ్మకం కుటుంబానికి ప్రొటెక్షన్ గా ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో సంకల్ప బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలి.. : డాక్టర్ రవి కృష్ణ.

## -ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ వక్తృత్వ పోటీలు.

### -ఉపన్యాస ప్రతిభ చూపిన 150 మంది బాలికలు. -విజేతలకు బహుమతుల ప్రదానం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బాలికల ఆత్మగౌరవం అంశంపై ఆంగ్ల, తెలుగు భాషలలో నిర్వహించిన పాఠశాల స్థాయి వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు ,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రామకృష్ణ విద్యా సంస్థల మేనేజర్ ప్రగతి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని అప్పుడే దేశం, సమాజం పూర్తిస్థాయి లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలికల అంకితభావం,పట్టుదల, క్రమశిక్షణ వివిధ రంగాల్లో అధిక శాతం బాలికలే విజేతలుగా నిలవడానికి దోహదం చేస్తున్నాయన్నారు. బాలికలను చదువులో, క్రీడలలో,సాంస్కృతిక పోటీలలో తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బాలికలు కూడా వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి కృషి చేయాలని కోరారు.



వక్తృత్వ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన నరేష్ బాబు ,నరేంద్ర, శేష ఫణి ,ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది బాలికలు అంశంపై పూర్తిస్థాయి అవగాహనతో మంచి భాషను ఉపయోగిస్తూ చక్కటి ఉపన్యాస ప్రతిభను కనపరిచారని, ఈ విధమైన పోటీల్లో పాల్గొనడం ద్వారా వారి ప్రతిభను మరింత మెరుగు పరచుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుందని, భావవ్యక్తీకరణ ఇనుమడిస్తుందని తద్వారా వారు ఎంచుకున్న రంగంలో ఎదగడానికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యుల విభాగం నాయకులు డాక్టర్ నాగమణి ,డాక్టర్ కల్పన ,డాక్టర్ నర్మద , డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ నాగరేఖ,డాక్టర్ సుసుమా, డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

**వక్తృత్వ పోటీ విజేతలు:** ఆంగ్లంలో శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన కాత్యాయని, హన్సిక రెడ్డి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా, శ్రీ శాంతినికేతన్ పాఠశాలకు చెందిన సుహానా తృతీయ స్థానం ,సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన ఉజ్వల, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన రేచల్ స్పెషల్ జూరి బహుమతులు అందుకున్నారు. తెలుగులో శ్రీ లక్ష్మీ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన మౌనిక ప్రథమ స్థానం, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన విహారికా ద్వితీయ స్థానం ,గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన జగదీశ్వరి తృతీయ స్థానం సాధించగా, శాంతినికేతన్ స్కూల్ కు చెందిన వీక్ష, శ్రీ శారదా విద్యాపీఠం పాఠశాలకు చెందిన ఇందిరా స్పెషల్ జూరీ బహుమతులు అందుకున్నారు.

## 26న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిర్మిస్తూ బైక్ రాలి నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడడం జరిగింది. ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను రద్దు చేసుకోవాలని. నాలుగు లేబర్ కోట్లను రద్దు రద్దుచేసి ఏప్రిల్ నుండి అమలు చేయదలచిన లేబర్ కోట్లను నిలిపివేయాలని. కోరుతూ పరిగణంలోకి తీసుకొని స్థానిక నంద్యాల సిపిఐ పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ బైక్ ర్యాలీలో ఈ రకమైన డిమాండ్లతో కూడి ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఉర్దూ మెటీరియల్ ను ఆవిష్కరించిన

### మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల టిడిపి కార్యాలయంలో అసోసియేషన్ తరపున తయారు చేసిన పదవ తరగతి లాంగ్వేజ్ ఉర్దూ మెటీరియల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు, ఉర్దూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకు, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందియమన్నారు. పదవ తరగతి ముస్లిం మైనారిటీ ఉర్దూ విద్యార్థులకు లాంగ్వేజ్ ఉర్దూ మెటీరియల్ను తయారు చేసి, ఉర్దు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్ హస్మద్దీన్, ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజద్ భాషా సిద్ధిఖి ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సి. ఫజ్లులూర్ రెహమాన్, ఎన్ ఎండి ఇబ్రహీం, షమీంబాను, మహ్మద్ ఇక్బాల్, ఉర్దూ సిఆర్పి నవాజ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం.

### -మానవత్వాన్ని చాటుకున్న ఎన్నారై దంపతులు.



ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 25:డోన్ మండలం, కోచెర్వు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్, స్ఫూర్తి సేవా సమితి ముఖ్య సభ్యులు, గ్రామీణ క్రీడాకారుడు నారాయణ స్వామి గత నెలలో గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయిలో పోల్ వాల్ట్, లాంగ్ జంప్ కేటగిరిలో అండర్ -60 విభాగంలో ఆడి మూడవ స్థానం కైవసం చేసుకుని ఈనెల 31 న కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీలకి ఎంపిక అయ్యాడు. నారాయణ స్వామి కేరళకు వెళ్లేందుకు అవసరమైన ఆర్థిక సహాయం 5000 వేల రూపాయలను స్ఫూర్తి శ్రేయోభిలాషులు, గుత్తి రిషి గోవనం నిర్వాహకులు, ఎన్నారై దంపతులు డాక్టర్ మాధవి లత, ఇంజనీర్ వంశీ కుమార్ లు శనివారం నాడు నారాయణ స్వామికి అందించి, ఆరుపదుల వయసులో ఆటో డ్రైవర్ గా ఉంటూ ఆటల్లో పాల్గొంటూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న నారాయణ స్వామిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, రాము, భాస్కర్, మోహన్ రెడ్డి, గుత్తి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులు దౌలత్ ఖాన్ కుటుంబానికి న్యాయం చేయాలి

### -నంద్యాల మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందిపై చర్యలు తీసుకొనే వరకు దశల వారీగా ప్రజా ఉద్యమం చేస్తాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
నంద్యాల పట్టణంలోని కార్యాలయంలో దౌలత్ ఖాన్ న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో అబ్దుల్ సమద్ మాట్లాడుతూ కార్గిల్ వీరుడు దౌలత్ ఖాన్ మృతికి కారణమైన మున్సిపల్ అధికారులను వెంటనే విచారణ చేసి శిక్షించాలని చెప్పడం జరిగింది మరియు దౌలత్ ఖాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం 50 లక్షలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి,దౌలత్ ఖాన్ కుటుంబంలో అర్హులైన ఒకరికి పార్మనెంట్ ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి జీవనో ఉపాధి కల్పించాలి అని డిమాండ్ చేసారు. ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ కార్గిల్ వీరుడు మాజీ సైనికులు దౌలత్ ఖాన్ కు జరిగిన ఈ సంఘటన చాలా పెద్ద విషయం,ఈ సమస్యను మేము రాజకీయం చేయడం లేదు దౌలత్ ఖాన్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మేము కమిటీ తరుపున పోరాటం చేస్తామని చెప్పడం జరిగింది. న్యాయశాఖ మంత్రి అయిన ఎన్ఎండి ఫరూక్ వెంటనే కలుగజేసుకొని మున్సిపల్ కమిషనర్ పై మరియు ఆ ఇద్దరి సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చూడాలని డిమాండ్ చేశారు.



చింతల రామ్మోహన్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలో కప్పం పట్టే విధానానికి స్వస్తి ఎప్పుడు పలుకుతుందో అని చెప్పి ఈరోజు నంద్యాల మంత్రి ని కలెక్టర్ ని ఆర్టీవో ని స్పష్టంగా అడగడం జరిగింది. నంద్యాల మున్సిపల్ అధికారులు చేసిన విధానం నుండి కార్గిల్ వీరుడు మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ అదే మునిసిపల్ ఆఫీస్ లో చనిపోవడం జరిగింది.ఆయినా కుడా నంద్యాల కలెక్టర్ కి కానీ మంత్రి కి గాని ఆర్టీవో కి గాని చీమ కుట్టి నట్టు కూడా లేకపోవడం చాలా విచారణకరం అని చెప్పడం జరిగింది. బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ దౌలత్ ఖాన్ మృతికి కారమైన నంద్యాల మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి మరియు ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి లేని పక్షంలో నంద్యాలలో ధర్నాలు,ధర్నాలు మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేయడానికి కూడా వెనుకాడబోమని చెప్పడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో సభ్యులు అబ్దుల్ సమద్,ఫాజిల్ దేశాయ్, చింతల రామ్మోహన్ , బాబా ఫక్రుద్దీన్ ,షేక్ కలాం,షేక్ సోహెల్, టి.కరీముల్లా, మస్తాన్ మరియు దౌలత్ ఖాన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుమన్ టీవీ నంద్యాల కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.






ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
నంద్యాల పటంలోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సుమన్ టీవీ నంద్యాల కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో నూతనంగా సుమన్ టీవీ కార్యాలయం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటి పరిష్కార దిశగా కథనాలను ప్రచురించి వాటి సమస్యలను తీర్చే విధంగా పనిచేస్తున్న సుమన్ టీవీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి , టిడిపి యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి, బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్ ,నంద్యాల జిల్లా సుమన్ టీవీ ఇంచార్జ్ రఘు ,సుమన్ టీవీ సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు , నంద్యాల సుమన్ టీవీ వైఫై భాష బిజెపి నాయకులు కసిటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ప్రాముఖ్యత పై అవగాహన

### - ఎస్.డి.పి.ఓ జావలి ఆల్ఫోన్సా

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఎస్.డి.పి.ఓ ఎం.జవాలి ఆల్ఫోన్సా పర్యవేక్షణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గురురాజ స్కూల్ యాజమాన్యంతో కలిసి సమన్వయంతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా, రోడ్ సేఫ్టీ, రాజ్యాంగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా ఉంచారు. కార్యక్రమం ద్వారా రోడ్లపై బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం, ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడంలో ప్రజల పాత్రను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా, నంద్యాల పట్టణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించడంతో పాటు రోడ్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన కలిగించింది. ర్యాలీలో విద్యార్థులు స్లోగన్లు పలుకుతూ, రోడ్డు భద్రత, రాజ్యాంగంపై సందేశాలు ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ బి.మల్లికార్జున గుప్త, 2 టౌన్ సిఐ శ్రీ ఇస్మాయిల్, టౌన్ పీఎస్ ఎస్ఐ




సుధాకర్ రెడ్డి, సురేష్ మరియు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. వారు ర్యాలీని విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజలకు చైతన్యం కలిగించడంలో విజయవంతమైంది, రోడ్లపై భద్రతకు సంబంధించిన ముఖ్యమైన సందేశాన్ని అందించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 జనవరి 2025

# కుంభమేళాలో సన్యాసం తీసుకున్న నటి



న్యూఢిల్లీ ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: అలహాబాద్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మాజీ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకుంది. జనవరి 24న మహాకుంభమేళాకు వెళ్లిన ఆమె మహామండలేశ్వర్ గా మారుతున్నట్లు ప్రకటించింది. తన జీవితం దేవుడికి అంకితం ఇస్తూ.. ఇక నుంచి ఆధ్యాత్మిక బాటలో ప్రయాణించాలి అనుకుంటున్నా అంటూ చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా తన పేరును శ్రీ యామై మమత నందగిరిగా మార్చుకుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో ఒకప్పుడు అగ్రతారగా వెలుగు వెలిగింది మమత కులకర్ణి. తాను నటించిన కరణ్ అర్జున్, క్రాంతివీర్, సబ్‌సే బడా ఖిలాడి, కిస్మత్, నజీబ్ సూపర్ హిట్ కావడంతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కూడా ప్రేమ శిఖరంతో పాటు మోహన్ బాబు హీరోగా వచ్చిన దొంగా పోలీస్ చిత్రంలో నటించింది ఈ భామ. అయితే సడన్‌గా తాను నటనకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించి అందరిని షాక్‌కి గురిచేసింది. ఇక 20 ఏండ్ల క్రితం నటనను వదిలేసి విదేశాల్లో వెళ్లి స్థిరపడింది మమత.. తాజాగా మహకుంభమేళలో కనపడడం.. సన్యాసం తీసుకోవడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.

# తాగుబోతుల భర్తలను భరించలేక ఒక్కటైన ఇద్దరు మహిళలు

గోరఖ్‌పూర్, జనవరి 25: భర్తలు పరమ తాగుబోతులు కావడంతో విసుగుచెందిన ఇద్దరు మహిళలు ఒక్కటయ్యారు. ఈ ఘటన యూపీలోని గోరఖ్‌పూర్‌లో జరిగింది. కవిత అనే ఓ మహిళ.. గుంజా అలియాస్ బబ్లూ అనే మరో మహిళను పెళ్లాడింది. డియోరియోలో ఉన్న చోటీ కాశీ శివాలయంలో ఆ ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ ఇద్దరు మహిళల మధ్య పరిచయం ఏర్పడింది. అయితే భర్తలు తాగుబోతులు కావడంతో.. ఆ ఇద్దరు చాలా దగ్గరయ్యారు. తాగుబోతు భర్తల వల్ల ఇద్దరూ గృహహింసకు గురయ్యారు. ఆ బాధలు తట్టుకోలేక .. తమ మధ్య ఉన్న పరిచయాన్ని పరిణయంగా మార్చుకున్నారు. గుంజా అనే మహిళ.. పెళ్లి కుమారుడిలా మారింది. కవిత నుదిటిపై ఆమె సింధూరం పెట్టింది. దండలు మార్చుకున్నారు. గుడిలోనే ఏడు అడుగులు కూడా నడిచారు. తమ భర్తలు ఎప్పుడూ తాగి వచ్చి తమను వేధించేవారన్నారు. ఆ టెన్షన్ తట్టుకోలేక.. ప్రశాంతమైన ప్రేమ జీవితాన్ని గడపాలనుకుంటున్నట్లు ఆ మహిళలు తెలిపారు. ఓ జంటగా గోరఖ్‌పూర్‌లో జీవిస్తామన్నారు. త్వరలో ఓ ఇళ్లు అద్దెకు తీసుకోనున్నారు. చాలా సాదాసీదాగా పెళ్లి జరిగినట్లు ఆలయ పూజారి ఉమా శంకర్ పాండే తెలిపారు.

# బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ వినూత్న నిరసన

### యమునా నదిలో కేజ్రీవాల్ కటౌట్ ముంచి నిరసన
### యమునా నదిని శుభ్రం చేస్తానని కేజ్రీవాల్ హామీ ఏమైందని చురకలు




న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:
దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో అధికారంలో ఉన్న ఆప్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ విమర్శలు తీవ్రమయ్యాయి. యమునా నది కాలుష్యంపై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ వినూత్నంగా నిరసన తెలిపారు. ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కటౌట్‌ను కలుషిత యమునా నదిలో ముంచారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌పై పోటీ చేస్తున్న పర్వేష్ వర్మ యమునా నది కాలుష్యంపై తన ప్రచారంలో దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పార్టీ నేతలు, మీడియాతో కలిసి రెండు బోటుల్లో యమునా నదిలోకి వెళ్లారు. 'నేను విఫలమయ్యా. నాకు ఓటు వేయవద్దు. 2025 నాటికి యమునా నదిని శుభ్రం చేయడంలో నేను విఫలమయ్యా' అని ఉన్న కేజ్రీవాల్ పెద్ద కటౌట్‌ను యమునా నదిలో పలుమార్లు ముంచారు. కాగా, ఈ సందర్భంగా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ మండిపడ్డారు. కలుషిత యమునా నదిని శుభ్రం చేస్తామని ఇచ్చిన హామీని ఆప్ నెరవేర్చలేదని విమర్శించారు. 'తల్లి యమునా నీటిని మనం పూర్తిగా శుభ్రం చేయగలం. దానిని శుభ్రం చేయడం రాకెట్ సైన్స్ కాదు. యంత్రాల ద్వారా బురదను తొలగించాలి. మురుగునీరు, నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మించాలి. ప్రధాని మోదీ సబర్మతి నదీ తీరాన్ని నిర్మించినట్లే, యమునా నదీ తీరాన్ని కూడా అదే విధంగా నిర్మించవచ్చు. పదకొండు సంవత్సరాలు చాలా ఎక్కువ సమయం' అని వర్మ అన్నారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ భారీ కటౌట్‌ను పర్వేష్ వర్మ యమునా నదిలో ముంచిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# తాజ్‌మహల్ ప్రేమికులకు శుభవార్త

### ఎంట్రీ ఫీజు లేకుండానే ఉచిత ప్రవేశం



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: ప్రేమ సౌధం తాజ్ మహల్‌ను వీక్షించాలనుకునే పర్యాటకులకు గుడ్‌న్యూస్. వరుసగా మూడురోజుల పాటు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించకుండానే ఉచితంగానే ప్రవేశం కల్పించనున్నారు. మొఘల్ చక్రవర్తి షాజహాన్ 370వ ఉర్సు సందర్భంగా ఈ అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 26 నుంచి 28 వరకు మూడురోజుల పాటు ఉర్సు జరుగనున్నది. ఈ సందర్భంగా పర్యాటకులకు ఉచితంగా తాజ్ మహల్ అందాలను వీక్షించే అవకాశం కల్పించారు. ఏటా షాజహాన్ వర్ధంతి సందర్భంగా ఉర్సు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో మూడురోజుల పాటు పర్యాటకులు తాజ్ అందాలను చూసి అనుభూతి చెందే అవకాశం దక్కనున్నది. అదే సమయంలో సందర్శకులు షాజహాన్‌తో పాటు ముంతాజ్ ఒరిజినల్ సమాధులను చూసేందుకు వీలుంటుంది. ఇతర సమయాల్లో సందర్శకులకు ఈ అవకాశం ఉండదు. ఉర్సు సమయంలోనే ప్రత్యేకంగా అండర్‌గ్రౌండ్ ద్వారాలను తెరుస్తారు. ఈ సమయంలోనే పర్యాటకులకు షాజహాన్, ముంతాజ్‌ల సమాధులను చూసే అవకాశం వస్తుంది. ఉర్సు తొలిరోజు సమాధులను శుద్ధి చేసి ప్రార్థనలు చేస్తారు. రెండోరోజు సుగంధ ద్రవ్య పరిమిళాల వేడుకలు జరుపుతారు. అలాగే ఖవ్వాలీ జరుగుతుంది. 28న ఖురానా?్వనీ, ఖుల్ కార్యక్రమాలు నిర్వహించి చాదర్‌ను అలంకరిస్తారు. మొదటి చాదర్‌ను ఉర్సు కమిటీ అందజేస్తుంది.

# సైఫ్ దాడి కేసులో దర్యాప్తు ముమ్మరం

### సైఫ్ బ్లడ్ శాంపిల్స్ సేకరణ   సైఫ్ దుస్తులు, నిందితులు దుస్తులు స్వాధీనం



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఇప్పటికే నటుడి వాంగ్మూలం తీసుకున్న పోలీసులు.. తాజాగా సైఫ్ బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించారు. ఘటన సమయంలో ఆయన ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, నేరం జరిగిన రోజు నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహబాద్ ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 16వ తేదీ జరిగిన ఘటనలో నిందితుడి దుస్తులపై రక్తపు మరకలు ఉన్నాయని, అవి సైఫ్‌వేనా కాదా అని తెలుసుకునేందుకు పోలీసులు శాంపిల్స్‌ను కలెక్ట్ చేశారు. సైఫ్ దుస్తులు, రక్త నమూనాలతోపాటు నిందితుడి దుస్తులను ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపించారు. ఇక దాడి కేసును పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. సైఫ్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన భార్య కరీనా కపూర్ పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కరీనా కపూర్ చెప్పిన వివరాలకు, ఘటన తీరుకు పొంతన కుదరలేదని తెలుస్తున్నది. సైఫ్ పై దాడి జరిగిన సమయంలో కరీనా ఇంట్లోనే ఉంది. ఇంట్లోకి ఒక వ్యక్తి ప్రవేశించాడని, పనిమనిషిపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో అతన్ని ప్రతిఘటించే క్రమంలో సైఫ్‌పై దాడి జరిగిందని కరీనా చెప్తూ వచ్చారు. దుండగుడిని గదిలో బంధించామని, తర్వాత అతడు తప్పించుకుపోయాడని పోలీసులకు చెప్పారు. అయితే, పోలీసులు సీన్ రీ క్రియేట్ చేయగా.. ఘటన తీరుకు, సైఫ్ ఇంట్లో వాళ్లు చెప్తున్న సమాచారానికి పొంతన లేదని తెలుస్తున్నది. కరీనా, పని మనిషిని వేర్వేరుగా విచారించి, తర్వాత ఇద్దరిని కలిపి విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. అత్యంత భద్రతతో కూడిన అపార్ట్‌మెంట్‌లోకి కుటుంబ సభ్యులు లేదా పనివారి సాయం లేకుండా కొత్త వ్యక్తి ప్రవేశించే అవకాశం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# చీనాబ్ వంతెనపై పరుగులు పెట్టిన వందేభారత్ రైలు

### విజయవంతమైన ట్రయల్‌రన్స్



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ బ్రిడ్జ్‌పై వందేభారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ వంతెనపై శనివారం వందేభారత్ రైలు ఫస్ట్ ట్రయల్ రన్స్ నిర్వహించారు. ట్రయల్ రన్స్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా పలు మార్గాల్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. దీంతో మరిన్ని మార్గాలకు ఈ రైళ్లను కేంద్ర విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును ఈ ఏడాది ప్రారంభించేందుకు కేంద్ర సిద్ధమైంది. మొత్తం 272 కిలోమీటర్ల మేర ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ లింక్ ప్రాజెక్ట్ దాదాపు పూర్తైంది. కత్రా, రిసియా మధ్య కొంత మేర పెండింగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లోనే పూర్తి కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక రైళ్లు రియాసి జిల్లాలోని అంజి వంతెన, చీనాబ్ వంతెన ద్వారా ఉధంపూర్, జమ్ము, కాట్రా గుండా వెళతాయి. సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుకుంటాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది. ప్రయాణం కూడా చాలా సులభతరం. ఇక కశ్మీర్ లోయ వరకూ సౌకర్యవంతంగా ప్రయాణాన్ని అందించేందుకు ఈ మార్గంలో నడిచే మొదటి రైలుగా వందేభారత్‌ను ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే ఈ రైలుకు ప్రత్యేక ఫీచర్లు అనుసంధానించారు. కశ్మీర్ లోయలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీంతో బయట విపరీతమైన మంచు కురుస్తున్నా లోపల ఉన్న ప్రయాణికులు వెచ్చదనాన్ని ఆస్వాదించేలా ఈ రైలును రైల్వే శాఖ ప్రత్యేకంగా రూపొందించింది. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా రైల్లోని నీరు గడ్డకట్టకుండా ఉండేందుకు అధునాతన వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉండనున్నట్లు సమాచారం.

# నిఘా నీడలో దేశరాజధాని

### కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు
### 15000 మంది పోలీసుల మోహరింపు..
### 70 కంపెనీల పారామిలటరీ బలగాలు



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్ (ఎఫ్ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు. పరేడ్ మార్గం, పరిసర ప్రాంతాలలో ఎఫ్ఆర్ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు జిల్లాల డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుందన్నారు. సంసిద్ధతను నిర్ధారించడానికి హొటల్స్, మాల్స్ భద్రతా సిబ్బందితో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించామని చెప్పారు.

# పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

### పెరుగుతున్న కేసుల సంఖ్య




ముంబై, ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25: :మహారాష్ట్రలోని పూణేలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సింగ్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సింగ్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ బారే సింగ్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్లయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అయితే, ఈ కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్నాయని తెలిసింది. .కానీ ఒకే సారి పూణెలో కేసుల సంఖ్య పెరగడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులలో ఎక్కువగా నగరంలోని సింహగర్ రోడ్ ప్రాంతంలో కనుగొన్నారు. అయితే, ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదని చెబుతున్నారు.. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. ఇది కొత్తగా నిర్ధారణ అయిన వ్యాధి కాదు, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచించారు. అయితే, ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియదని కూడా చెప్పారు. పూణే మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం బాధిత రోగుల నుండి సేకరించిన నమూనాలను పరీక్ష కోసం పంపింది.



# రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకోచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.

## రాజాసాబ్‌లో నా పాత్రను

# ఊహించలేరు



నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రాయాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



## తిరుమలను దర్శించుకున్న నితిన్

టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.




# 'గాంధీ తాత చెట్టు'టీమ్‌ను అభినందించిన చరణ్

**చరణ్ మేకోవర్ చూసి అభిమానులు ఫిదా**
**నెట్టింట వైరల్‌గా మారిన చరణ్ న్యూలుక్**




ప్రముఖ కథానాయకుడు రామ్‌చరణ్ ప్రస్తుతం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నాడు. పల్లెటూరిలో జరిగే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో జరిగే పీరియాడిక్ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ క్రీడాకారుడిగా ఓ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తాడని తెలిసింది. ఆయన గత కొద్ది రోజులుగా ఈ లుక్‌కు సంబంధించిన మేకోవర్‌లో ఉన్నాడు. అయితే 'గేమ్ ఛేంజర్' విడుదల తరువాత చరణ్ ఎటువంటి ఈవెంట్‌కు హాజరు కాలేదు. అయితే తాజాగా రామ్‌చరణ్ లేటెస్ట్ లుక్ బయటికొచ్చింది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ కూతురు సుకృతి బండ్రెడ్డి నటించిన 'గాంధీ తాత చెట్టు' ఈ శుక్రవారం విడుదలైంది. ఈ సినిమాకు మంచి స్పందన వస్తుండటం, ప్రత్యేకంగా ఈ చిత్రంలో లీడ్ రోల్‌లో యాక్ట్ చేసిన సుకృతికి ఆమె నటనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రామ్‌చరణ్‌తో పాటు ఆయన సతీమణి ఉపాసన 'గాంధీ తాత చెట్టు' టీమ్‌తో పాటు సుకృతిని ప్రత్యేకంగా అభినందించారు. ఇక ఈ ఫోటోస్‌లో రామ్‌చరణ్‌ను చూసిన ఆయన అభిమానులు లుక్ అదిరిపోయింది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# ఇండస్ట్రీలో నెపోటిజం ఉంది

సిని పరిశ్రమలో నెపోటిజం (బంధు ప్రీతి) ఉందనే విషయాన్ని ఎవరైనా అంగీకరిస్తారు. ఎంతో మంది స్టార్ కిడ్స్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయ్యారు. మరికొందరు క్లిక్ కాలేక కనుమరుగయ్యారు. ఇదే అంశంపై టాలీవుడ్ హీరో మంచు విష్ణు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినీ పరిశ్రమలో నెపోటిజం ఉందనే విషయాన్ని తాను కూడా అంగీకరిస్తానని విష్ణు తెలిపారు. అయితే నెపోటిజం అనేది కేవలం ఎంట్రీకి మాత్రమే ఉపయోగపడుతుందని చెప్పారు. ట్యాలెంట్ ఉంటేనే జనాలు ఎంకరేజ్ చేస్తారని... లేకపోతే ఇండస్ట్రీలో నిలబడటం చాలా కష్టమని అన్నారు. మన కష్టం మీదే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని చెప్పారు. తన తొలి సినిమా ఫ్లాప్ అయినప్పటికీ... తనలో ఏదో ట్యాలెంట్ ఉందని ఆడియన్స్ గుర్తించారని... తనను హీరోగా అంగీకరించారని తెలిపారు. అందువల్లే తాను ఇన్నేళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నానని చెప్పారు. సినిమాల విషయానికి వస్తే సొంత బ్యానర్ లో మంచు విష్ణు 'కన్నప్ప' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విష్ణు, మోహన్ బాబుతో పాటు పలువురు స్టార్లు నటిస్తున్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ కూడా ఈ సినిమాలో కనిపిస్తారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం ఈ ఏడాది ఏప్రిల్ లో విడుదల కాబోతోంది.

# ఎమర్జెన్సీ సినిమాకు బ్రిటన్ ఎంపీ మద్దతు



న్యూఢిల్లీ: బ్రిటన్‌లో ఎమర్జెన్సీ చిత్రం స్క్రీనింగ్‌ను కొందరు సిక్కులు అడ్డుకున్నారు. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను రద్దు చేశారు. దీన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ ఖండించారు. భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదు అని ఆ కన్జర్వేటివ్ నేత యూకే పార్లమెంట్‌లో మాట్లాడారు. దానికి చెందిన వీడియోను కంగనా తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. తన చిత్రానికి బ్రిటన్ ఎంపీ మద్దతు పలికారని, కానీ భారతీయ రాజకీయవేత్తలు, ఫెమినిస్టులు మౌనంగా ఉన్నట్లు ఆమె ఆరోపించారు. ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న అంశంపై భారతీయ విదేశాంగ శాఖ.. బ్రిటన్‌తో చర్చించింది. విదేశాంగ శాఖ తమ అభ్యర్థనలను వెల్లడించింది. హారో వూ సినిమా హాల్‌లో ఎమర్జెన్సీ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను కొందరు ప్రో ఖలిస్తానీయులు అడ్డుకున్నారు. సుమారు 40 నిమిషాల సినిమా ముగిసిన తర్వాత.. మాస్కులు ధరించిన ఖలిస్తానీ మద్దతుదారులు ఆ ఫిల్మ్ ప్రదర్శన నిలిపివేశారు. చిత్రాన్ని తిలకిస్తున్న ప్రేక్షకుల్ని బెదిరించి బయటకు పంపించారు. దీన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ తప్పుపట్టారు. ఫిల్మ్ స్క్రీనింగ్‌ను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టవచ్చు కానీ, ప్రాథమిక హక్కు అయిన భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదన్నారు. బ్రిటన్‌లోని పలు సినిమా హాళ్లలో ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను నిలిపివేసిన అంశాన్ని పరిశీలించామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ తెలిపారు. భావ స్వేచ్ఛ, భావ ప్రకటనను వేరుగా చూడరాదన్నారు. చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న వారిపై బ్రిటన్ సర్కారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని సిక్కుల వ్యతిరేక చిత్రంగా భావిస్తున్నామని సిక్కు ప్రెస్ అసోసియేషన్ ఓ ప్రకటనలో పేర్కొన్నది.